ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, అక్టోబర్ 23, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## కుల, మత రహిత కాలమ్ ఉండాల్సిందే

2017లో దాఖలైన పిల్‌లో విచారణ ముగించిన హైకోర్టు ధర్మాసనం

### నగరంలో సీఆర్‌పీఎఫ్ స్కూల్‌కు

## బాంబు బెదిరింపు

బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు.. బాంబు లేదని నిర్ధారణ





## సీఎం సహాయనిధికి రూ.18.69 కోట్లు

డిప్యూటీ సీఎం భట్టికి చెక్కును అందిస్తున్న విద్యుత్ ఉద్యోగులు

# ‘హాన్’ను ఎలా పునరుద్ధరించారు?



- నదికి తిరిగి జీవం పోసిన విధానాన్ని అడిగి తెలుసుకున్న పొంగులేటి బృందం
- సియోనామ్ వాటర్ రిసోర్స్ రికవరీ ప్లాంట్ సందర్శన
- యంగ్‌వన్ కార్పొరేషన్ చైర్మన్, సీఈవో కీ హాక్ సంగ్‌తో భేటీ
- సియోల్‌లో రెండోరోజు పర్యటన

హైదరాబాద్: మూసీ పునరుద్ధరణపై అధ్యయనానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో దక్షిణ కొరియాలోని సియోల్ వెళ్లిన అధికారుల బృందం రెండో రోజైన మంగళవారం అక్కడ విస్తృతంగా పర్యటించింది. తొలుత హాన్ నదిని సందర్శించి నది పునరుద్ధరణ పనులను పరిశీలించింది. ఒక ప్పుడు మురికి కాలువలా ఉన్న నదికి జీవం పోసిన విధానాన్ని మంత్రులు పొంగులేటి, పొన్నం అక్కడి అధికారులను అడిగి తెలుసుకు న్నారు. సియోల్‌లో నీటి సరఫరా, పర్యావరణ, ఆర్థిక వ్యవస్థకు ఈ నది ఎలా కీలకంగా మారిందో అక్కడి అధికారులు వారికి వివరించారు. అనంతరం మంత్రుల బృందం దక్షిణ కొరియాకు చెందిన ప్రపంచ ప్రఖ్యాత వస్త్ర తయారీ సంస్థ యంగ్‌వన్ కార్పొరేషన్ చైర్మన్, సీఈవో ‘కీ హాక్ సంగ్’తో సమావేశమైంది. వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో వస్త్ర తయారీ పరిశ్ర మలు ఏర్పాటు చేసేందుకు ఇటీవల ముందు కొచ్చిన ఆయన.. త్వరలోనే ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభిస్తామని మంత్రులకు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఏర్పాటైన ఫ్యాషన్ టెక్నాలజీ యూనివర్సిటీ, స్కిల్స్ యూనివర్సిటీ గురించి పొంగులేటి, పొన్నం ఆయనకు వివరించారు. ఆ తర్వాత సియోల్ లోని సియోనామ్ వాటర్ రిసోర్స్ రికవరీ ప్లాంట్‌ను అధికారుల బృందం సందర్శించింది. నీటి శుద్ధీక రణ ఎలా జరుగుతోందో

(మిగతా 2వ పేజీలో)

# కేసీఆర్ దూరదృష్టి.. తెలంగాణ పరిపుష్టి



- కేసీఆర్ దూరదృష్టి.. తెలంగాణ పరిపుష్టి
- సూచీల్లో రాష్ట్రం అగ్రభాగాన
- ఈపీడబ్ల్యూ తాజా ఇష్యూలో వాస్తవాలు
- కేసీఆర్ సమర్థపాలనకు పక్కా సాక్ష్యాలు
- ఈపీడబ్ల్యూ నివేదికను షేర్ చేసిన కేటీఆర్
- కాంగ్రెస్ దివాలాకోరుతనంపై మండిపాటు
- తప్పుడు ప్రచారంపై క్షమాపణకు డిమాండ్

హైదరాబాద్, అక్టోబర్ 22 : కేసీఆర్ పదేండ్ల పాలనలో తెలంగాణ తిరుగులేని ఆర్థిక శక్తిగా అవతరించిందన్న విషయం మరోమారు స్పష్టమైంది. జీఎస్‌డీపీ, ఓన్ ట్యాక్స్ రెవె న్యూ, తలసరి ఆదాయం, విద్యుత్తు వినియోగం, వ్యవసాయ ఉత్పత్తులు ఇలా ప్రతి రంగంలో తెలంగాణను కేసీఆర్ అగ్రభాగాన నిలిపారన్న విషయం సాక్ష్యాధారాలతో నిరూపితమైంది. బీఆర్‌ఎస్ ప్రభుత్వం భారీగా అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందంటూ కాంగ్రెస్ చేస్తున్నవి దివాలాకోరు ఆరోపణలేనని స్పష్టమైంది. ప్రఖ్యాత ‘ఎకనమిక్ అండ్ పొలిటికల్’ వీక్లీ (ఈపీడబ్ల్యూ) ‘ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, అప్పుల నిర్వహణ, రిసోర్స్‌మేనేజ్‌మెంట్ ఇండెక్స్ సూచీలను వెల్లడించింది. ఇందులో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. ఆర్థిక నిర్వహణలో 2014-15 నుంచి 2022-23 వరకు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉన్న ఈ ఇండెక్స్‌ను ఎక్స్‌లో షేర్ చేసిన బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పసలేని ఆరోపణలపై విరుచుకుపడ్డారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి, ఆరోగ్యమంత్రి సహా కాంగ్రెస్ నేతలు చేస్తున్నవి తప్పుడు ఆరోపణలేనని ఈ దెబ్బతో తేలిపోయిందని పేర్కొన్నారు. అప్పుల నిర్వహణ ఇండెక్స్, రిసోర్సెస్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్‌లోనూ దేశంలోనే తెలంగాణ రెండోస్థానంలో ఉన్నదని తెలిపారు. కేసీఆర్ సారథ్యంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆర్థిక నిర్వహణతోపాటు అప్పుల విషయంలో ఎంత క్రమశిక్షణగా వ్యవహరించిందో చెప్పేందుకు ఈ గణాంకాలే నిదర్శనమని చెప్పారు. వాస్తవాలు ఇలా ఉంటే కాంగ్రెస్ నేతలు మాత్రం రాష్ట్రం దివాలా తీసిందని దిక్కుమాలిన ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. అధికారమే పరమావధిగా ప్రజలకు ఇచ్చిన

(మిగతా 2వ పేజీలో)



### ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కారానికి...

## అన్నివిధాలా సహకరిస్తాం: మోదీ

పుతిన్‌కు మరోసారి స్పష్టం చేసిన మోదీ

నేడు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ

కజాన్: రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి తక్షణం శాంతియుత పరిష్కారం కనుగొనాల్సిన అవసరముందని ప్రధాని నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. ఈ దిశగా ఎలాంటి సాయమైనా చేసేందుకు భారత్ సదా సిద్ధమని ప్రకటించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ఈ మేరకు హామీ ఇచ్చారు. 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మంగళవారం రష్యాలోని కజాన్ నగరం చేరుకున్నారు. గత మూడు నెలల్లో మోదీ రష్యా వెళ్లడం ఇది రెండోసారి. కజాన్ చేరిన కాసేపటికే ఆయన పుతిన్‌తో సమావేశమయ్యారు. ఉక్రెయిన్ యుద్ధంతో పాటు

(మిగతా 2వ పేజీలో)

# అవమానాలు చాలు.. ఇకనైనా బతకనివ్వండి



- ఈరోజు మమ్మల్ని
- కాంగ్రెస్ పార్టీ చంపేసింది
- ఎన్జీవో పెట్టుకుని ప్రజలకు సేవ చేస్తా
- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిసంచలన వ్యాఖ్యలు
- గంగారెడ్డి హత్యతో తీవ్ర భావోద్వేగం

జగిత్యాల: ‘అవమానాలు చాలు.. ఇకనైనా బతకనివ్వండి. ఈ రోజు మమ్మల్ని కాంగ్రెస్ పార్టీ చంపేసింది. ఎన్జీవో పెట్టుకోనైనా ప్రజలకు సేవ చేస్తా..’అంటూ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. తన ప్రధాన అనుచరుడు గంగారెడ్డి హత్యకు గురికావడంతో జీవన్‌రెడ్డి తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన ఒకానొక దశలో కాంగ్రెస్ పార్టీ చంపిందని వ్యాఖ్యానించారు. నాలుగు దశాబ్దాలపాటు పార్టీకి సేవ చేస్తే మంచి బహుమతి ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశాడు. గంగారెడ్డి హత్యతో ఆందోళనకు దిగిన జీవన్‌రెడ్డికి మద్దతుగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ జగిత్యాలకు రాగా ‘నీకో దండం.. నీ పార్టీకో దండం.. ఇకనైనా బతకనివ్వండి..’అంటూ దండం పెడుతూ వ్యాఖ్యానించడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ జీవన్‌రెడ్డికి ఫోన్ చేసి హత్యకు దారి తీసిన పరిస్థితులను తెలుసుకునేందుకు ప్రయత్నించగా మధ్యలోనే ఫోన్ కట్ చేశారు. ‘ఒకప్పుడు బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఏకైక ఎమ్మెల్యేగా ఉన్న. అయినా బీఆర్‌ఎస్ వైఫల్యాలు, ఉద్యోగుల సమస్యలు, మహిళల సమస్యలు, రైతుల సమస్యలు ఇలా అన్నీ లేవనెత్తి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశా. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో నా స్థానం ఎక్కడో

(మిగతా 2వ పేజీలో)



## కొనసాగుతున్న బాంబు బెదిరింపులు

న్యూఢిల్లీ: దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులకు బాంబు బెదిరింపు హెచ్చరికలకు తెరపడటం లేదు. సోమవారం రాత్రి నుంచి మంగళవారం వరకు సుమారు 50 విమానాల్లో బాంబులు పెట్టామంటూ ఆగంతకులు సోషల్ మీడియా ద్వారా బెదిరించారు. ఇందులో ఎయిరిండియా, ఇండిగోకు చెందిన 13 చొప్పున విమానాలు, ఆకాశ ఎయిర్‌కు చెందిన 12, విస్తార విమానాలు 11 ఉన్నాయి. బెదిరింపుల నేపథ్యంలో సోమవారం రాత్రి ఇండిగో తన మూడు సర్వీసులను సౌదీ అరేబియా, ఖతార్‌లకు మళ్లించాల్సి వచ్చింది. అయితే, ఇవన్నీ వట్టివేనని తేలింది. తాజా ఘటనతో కలిపి 9 రోజుల్లో 170కి పైగా విమాన సర్వీసులకు బెదిరింపులు అందినట్లయింది. బాంబు హెచ్చరికల కారణంగా

(మిగతా 2వ పేజీలో)

# కేసీఆర్ దూరదృష్టి.. తెలంగాణ పరిపుష్టి

ఆరు గ్యారెంటీలు, 420 హామీలను నెరవేర్చడం చేతకాకే కేసీఆర్‌పై కాంగ్రెస్ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నదని కేటీఆర్ మండిపడ్డారు. రాష్ట్రం ఆర్థికంగా పరిపుష్టంగా ఉందని, దివాలా తీసింది కాంగ్రెస్ నాయకుల బుర్రలేనని విమర్శించారు. కాంగ్రెస్ తన చేతకానితనాన్ని కప్పి పుచ్చుకునేందుకు పిచ్చి వాగుడుతో తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### రాష్ట్రాన్ని బలోపేతం చేసింది బీఆర్ఎస్సే

తెలంగాణ తన సొంత ఆదాయాన్ని సమకూర్చుకోవడంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నదని కేటీఆర్ స్పష్టం చేశారు. స్టేట్ ఓన్ టాక్స్ రెవెన్యూలో అగ్రభాగాన ఉంటూనే స్వయం పోషక రాష్ట్రంగా ఎదిగిందని వివరించారు. అప్పుల విషయంలో ఎప్పుడూ ఎఫ్ఆర్‌బీఎం పరిమితిని దాటకుండా ఆర్థిక క్రమశిక్షణ పాటించామని గుర్తుచేశారు. జీఎస్‌డీపీలో అప్పుల నిష్పత్తి తకువగా ఉన్న రాష్ట్రాల సరసన తెలంగాణ నిలిచిందనే విషయం తెలిసినా తప్పుడు ప్రచారాలతో పైశాచిక ఆనందం పొందారని విమర్శించారు. తమ ప్రభుత్వం దీర్ఘకాలిక రుణాలు తీసుకుందని, వాటిపై వడ్డీల చెల్లింపు భారం స్వల్పమేనని తెలిపారు. రెవెన్యూ వ్యయంలో వడ్డీల చెల్లింపు శాతం అతి తకువగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. కేసీఆర్ చేసిన అప్పుల్లో సింహభాగం మూలధన వ్యయం చేశారని, తద్వారా ఆస్తులు, సంపద సృష్టి జరిగిందని వివరించారు.

### కేసీఆర్ హయాంలో అద్భుతాలు

తెలంగాణ కన్నా అనేక దశాబ్దాల ముందు ఏర్పడి, పెద్ద రాష్ట్రాలుగా ఉన్నవాటిని తలదన్నేలా రాష్ట్రం ఎదగడం అద్భుతమని కేటీఆర్ పేర్కొన్నారు. దేశాన్ని పోషించే ఐదారు రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలవడం కేసీఆర్ కృషితోనే సాధ్యమైందని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అత్యంత సమర్థంగా నిర్వహించడం వల్లనే ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్‌లో నంబర్‌వన్‌గా ఉన్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేసినందుకు కాంగ్రెస్ నాయకులు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ఎంతో కష్టపడి గాడినపెట్టిన ఆర్థిక వ్యవస్థను చేతకాని విధానాలతో నాశనం చేయొద్దని హితవు పలికారు.

### అయినా తప్పుడు ప్రచారాలే

కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ పలుమార్లు పక్కా లెక్కలతో అసెంబ్లీలోనే వాస్తవాలను వెల్లడించిన విషయాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తుచేసుకున్నారు. ఆర్‌బీఐ, కాగ్, ప్రధానమంత్రి ఆర్థిక సలహామండలి నివేదికలు, ఆర్థిక వేత్తల విశ్లేషణలన్నీ తెలంగాణ ఆర్థిక పరిపుష్టిని పదేపదే నిరూపించినా తప్పుడు ప్రచారాలు చేయడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రచురించిన సామాజిక, ఆర్థిక నివేదికలో సైతం పదేండ్ల తెలంగాణ ఆర్థిక సత్తాను కండ్లకు కట్టే గణాంకాలను చెప్పక తప్పని వైనాన్ని ఆయన ఉదహరించారు. కండ్ల ముందు అన్నీ కనిపిస్తున్నా కాంగ్రెస్ పార్టీ క్షమించరాని రీతిలో తప్పుడు ప్రచారం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్ పదేండ్ల పాలనపై ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా చివరికి సత్యమే గెలుస్తుందని స్పష్టం చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ బంగారు తునక అయ్యింది. ఇక్కడ ఎకరం కొనాలంటే ఆంధ్రాలో పదెకరాలు అమ్ముకోవాలని పొరుగురాష్ట్రాలే ఆశ్చర్యపోయిన సందర్భాలు కోకొల్లలు. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదిగింది. భూమి విలువ పెరిగింది. కానీ గత పది నెలల్లో రియల్టీ రంగం నేలకరుచుకుపోయింది. స్థలాలు కొనేవారు, అమ్మేవారు లేరు. ప్రాజెక్టులు ఆగిపోయాయి. ఆదాయం పడిపోయింది. సమైక్య ఏలుబడిలో పడావుపడిన తెలంగాణ.. పదేండ్లలో అన్నపూర్ణగా ఎదిగింది. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచింది. ఇక్కడి సాగు విధానాలు, రైతు పథకాలు దేశానికే మాడల్‌గా నిలిచాయి. మరి నేడు!? విత్తనాల కోసం క్యూలు, ఎరువుల కోసం ఎదురుచూపులు! భరోసా లేదు.. బీమా అందదు.. రుణమాఫీ పూర్తికాదు! పంట పోతే పరిహారం రాదు, దిగుబడి వస్తే కొనే దిక్కులేదు! కేసీఆర్ ప్రభుత్వ విధానాలు, ఆర్థిక క్రమశిక్షణ, వనరుల సద్వినియోగంతో సుసంపన్న రాష్ట్రంగా ఎదిగింది. జీడీపీ వృద్ధిరేటులో దేశంలోనే టాప్‌లో నిలిచింది. మరి ఇప్పుడు? కాంగ్రెస్ పాలనలో వృద్ధి మందగించింది. పైగా 75వేల కోట్ల అప్పు చేసిన సర్కార్.. బకాయిలు చెల్లించిందీ లేదు. కొత్త ప్రాజెక్టు చేపట్టిందీ లేదు.

# ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కారానికి...

# అన్నివిధాలా సహకరిస్తాం: మోదీ

పలు అంశాలపై నేతలిద్దరూ లోతుగా చర్చించుకున్నారు. “ఉక్రెయిన్ సంక్షోభానికి తెర దించే విషయమై మీతో నేను నిత్యం సంప్రదింపులు జరుపుతూనే ఉన్నా. నేను ముందునుంచీ చెబుతున్నట్టుగా ఏ సమస్యకైనా శాంతియుత పరిష్కారమే ఏకైక మార్గం” అని ఈ సందర్భంగా పుతిన్‌కు మోదీ మరోసారి స్పష్టం చేశారు. ఆయనతో అన్ని విషయాలపైనా అర్థవంతమైన చర్చ జరిగినట్టు అనంతరం ప్రధాని వెల్లడించారు. ఉక్రెయిన్‌పై రెండేళ్లకు పైగా జరుపుతున్న యుద్ధాన్ని విరమించేలా పుతిన్‌ను ఒప్పించి సంక్షోభానికి తెర దించగలిగింది మోదీ ఒక్కరేనని ప్రపంచ దేశాధినేతలంతా అభిప్రాయపడుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వారి భేటీకి అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది. రెండు రోజుల పాటు జరగనున్న బ్రిక్స్ సదస్సులో భాగంగా ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో కూడా మోదీ సమావేశమయ్యారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో ఆయన బుధవారం భేటీ కానున్నారు. విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఈ మేరకు వెల్లడించారు.

### నాకు, మోదీకి మధ్య అనువాదం అవసరమే లేదు: నవ్వులు పూయించిన పుతిన్

మోదీతో భేటీ సందర్భంగా పుతిన్ చేసిన వ్యాఖ్యలు నవ్వులు పూయించాయి. “భారత్‌తో రష్యా బంధం ఎంత బలంగా ఉందంటే నా మాటలను అర్థం చేసుకోవడానికి బహుశా మీకు అనువాదం కూడా అవసరం లేదేమో!” అని మోదీని ఉద్దేశించి పుతిన్ అన్నారు. దాంతో ప్రధానితో సహా భేటీలో పాల్గొన్న ఇరు దేశాల ఉన్నతాధికారులు తదితరులంతా చిరునవ్వులు చిందించారు. భారత్‌తో రష్యా బంధం అత్యంత ప్రత్యేకమైనది. ఎంతో దృఢమైనది. అది నానాటికీ మరింతగా బలపడుతోంది” అని ఈ సందర్భంగా పుతిన్ అన్నారు. అంతర్జాతీయంగా బ్రిక్స్ కూటమి ప్రాధా న్యం నానాటికీ పెరుగుతోందని మోదీ అభిప్రాయపడ్డారు. “కీలకమైన అంతర్జాతీయ అంశాలపై చర్చలకు బ్రిక్స్ ప్రధాన వేదికగా మారుతోంది. అభివృద్ధి, పరస్పర సహకారం, వాతావరణ మార్పులు, ఆర్థిక సహకారం, దేశాల మధ్య పలు రకాలైన కీలక సరఫరా వ్యవస్థల నిర్మాణం వంటివాటిపై నూతన ఆలోచనల కలబోతకు కేంద్రంగా రూపుదిద్దుకుంటోంది. గతేడాది పలు కొత్త దేశాలు బ్రిక్స్ సభ్యులుగా చేరాయి. మరెన్నో దేశాలు చేరేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రపంచ శాంతి, ప్రగతికి సంబంధించిన పలు కీలక అంశాలపై బ్రిక్స్ దేశాధినేతలతో ఫలవంతమైన చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నా” అని పేర్కొన్నారు. ఈ కూటమి 2006లో బ్రెజిల్, రష్యా, భారత్, చైనాలతో బ్రిక్ పేరిట ఏర్పాటైంది. 2010లో దక్షిణాఫ్రికా చేరికతో బ్రిక్స్‌గా మారింది. గతేడాది ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, యూఏఈ కూడా కూటమిలో చేరాయి.

### కాల పరీక్షకు నిలిచిన బంధం: మోదీ

గత మూడు నెలల్లోనే రష్యాలో ఇది తన రెండో పర్యటన అని మోదీ గుర్తు చేసుకున్నారు. “ఇరు దేశాల మధ్య నానాటికీ బలపడుతున్న ప్రగాఢ బంధానికి, స్నేహానికి, సమన్వయానికి ఇది సూచిక. రష్యా, భారత మైత్రి కాలపరీక్షకు నిలిచిన బంధం. భారత ఆర్థికాభివృద్ధిలో, భద్రతలో రష్యాది కీలక పాత్ర” అంటూ ప్రస్తుతించారు. చరిత్రాత్మక కజాన్ నగరంలో భారత్ నూతన కాన్సులేట్‌ను తెరవడం పట్ల ఆనందంగా ఉందని ఈ సందర్భంగా మోదీ అన్నారు. గత జూలైలో కూడా ఆయన రష్యాలో పర్యటించడం తెలిసిందే. ఆ సందర్భంగా పుతిన్‌తో జరిగిన శిఖరాగ్ర భేటీలో పలు విషయాలపై లోతుగా చర్చించారు.

# ఆరబోసిన ధాన్యం నీటిపాలు

## చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో వరదలో కొట్టుకుపోయిన ధాన్యం సకాలంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించకపోవడంతో రైతులకు తీవ్ర నష్టం



చౌటుప్పల్: సకాలంలో ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోముడంతో రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటంతా నీటిపాలు చేయాల్సి వచ్చింది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో మంగళవారం సాయంత్రం కురిసిన ఆకస్మిక భారీ వర్షానికి స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం రాశులు కొట్టుకుపోయాయి. ధాన్యాన్ని ఎండలో ఆరబెట్టుకుని తిరిగి కుప్పలు పోసుకునే సమయంలో వర్షం రావడంతో రైతులు ఏమి చేయాలో తెలియక పరుగులుమొట్టారు. అప్పటికప్పుడు ధాన్యాన్ని కుప్పలుగా పోసుకున్నారు. పట్టాలు కప్పుకున్నారు. పెద్ద ధాన్యం కుప్పలను ట్రాక్టర్లతో దగ్గరకు చేర్చుకునే ప్రయత్నం చేశారు. అయినా వర్షం భారీగా కురవడంతో వరద నీటి ప్రవాహంలో ధాన్యం కుప్పలు కొట్టుకుపోయాయి. దీంతో రైతులు బోరున విలపించారు.

# నగరంలో సీఆర్‌పీఎఫ్ స్కూల్‌కు బాంబు బెదిరింపు

## బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు.. బాంబు లేదని నిర్ధారణ



జవహర్‌నగర్: ఢిల్లీలోని ఓ సీఆర్పీఎఫ్ పాఠశాల ప్రహరీ వద్ద మూడు రోజుల కిందట బాంబు పేలుడు సంభవించిన ఘటనను మరువక ముందే హైదరాబాద్ శివారులోని జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న సీఆర్పీఎఫ్ పాఠశాలకు వచ్చిన బాంబు బెదిరింపు సందేశం మంగళవారం కలకలం రేపింది. గుర్తుతెలియని దుండగులు సోమవారం అర్ధరాత్రి సీఆర్పీఎఫ్ పాఠశాలకు ఈ%-%మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు సందేశం పంపారు. జవహర్‌నగర్ సీఆర్పీఎఫ్ పాఠశాలతోపాటు ఢిల్లీలోని రోహిణి, ద్వారకాలోగల సీఆర్పీఎఫ్ పాఠశాలలో బాంబులు అమర్చినట్లు అందులో పేర్కొన్నారు. మంగళవారం ఉదయం పాఠశాల ప్రారంభమయ్యాక యాజమాన్యం ఈ-మెయిల్‌ను చూసి అప్రమత్తమైంది. వెంటనే విద్యార్థులను బస్సుల్లో ఇళ్లకు తరలించడంతోపాటు పోలీసులకు సమాచారం అందించింది. దీంతో సీఆర్పీఎఫ్, ఆర్ఏఎఫ్ పోలీసులతోపాటు రాచకొండ సీపీ సుధీర్‌బాబు, మల్కాజిగిరి డీసీపీ పద్మజ, కుషాయిగూడ ఏసీపీ మహేశ్, జవహర్‌నగర్ సీఐ సైదయ్య పాఠశాలకు చేరుకొని పరిసర ప్రాంతాలను, పాఠశాల భవనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. జాగిలాలతో, బాంబు స్క్వాడ్‌తో అనువనవూ గాలించి బాంబు లేదని నిర్ధారించారు. తమిళనాడు డిప్యూటీ సీఎం సతీమణి పేరున కొందరు దుండగులు ఫేక్ ఐడీ సృష్టించి ఇలాంటి బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు.

# కొనసాగుతున్న బాంబు బెదిరింపులు

బెంగళూరు-జెడ్డా సర్వీసును దోహా(ఖతార్)కు, కోజికోడ్-జెడ్డా విమానాన్ని రియాద్(సౌదీ అరేబియా)కు, ఢిల్లీ-జెడ్డా సర్వీసును మదీనా(సౌదీ అరేబియా)కు మళ్లించామని ఇండిగో తెలిపింది. ప్రయాణికులందరినీ సురక్షితంగా దించి వేసి, విమానంలో పూర్తి స్థాయిలో తనిఖీలు జరిపామని వివరించింది. ఢిల్లీ-దమ్మమ్, ఇస్తాంబుల్-ముంబై, ఇస్తాంబుల్-ఢిల్లీ, మంగళూరు-ముంబై, అహ్మదాబాద్-జెడ్డా, హైదరాబాద్-జెడ్డా, లక్నో-పుణే విమానాలకు కూడా బాంబు హెచ్చరికలు అందాయని ఇండిగో వెల్లడించింది. అయితే, ఎయిరిండియా తమ విమాన సర్వీసులకు అందిన బాంబు బెదిరింపులపై ఎటువంటి ప్రకటన చేయలేదు. సోషల్ మీడియా ద్వారా తమ విమానాలకు కూడా బెదిరింపులు వచ్చాయని విస్తార ప్రతినిధి చెప్పారు. మిగతా వివరాలను ఆయన తెలపలేదు. బాంబు బెదిరింపులు వట్టివేనని తెలిసినా, ఈ విషయాన్ని సీరియస్‌గానే తీసుకుంటున్నామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పారు. 1982 నాటి సప్రెషన్ ఆఫ్ అన్ లాఫుల్ యాక్ట్స్ ఎగెనెస్ట్ సేఫ్టీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ యాక్ట్(ఎస్‌యూఏఎస్‌సీఏ)కు సవరణలు చేయాలని కేంద్రం యోచిస్తోంది. దీని ప్రకారం బెదిరింపులకు పాల్పడే వారిని కోర్టు ఉత్తర్వులతో పనిలేకుండానే వెంటనే అరెస్ట్ చేసి, విచారణ చేపట్టేందుకు అవకాశమేర్పడుతుంది. అలాగే, దోషులకు కఠిన శిక్షలు పడేలా విమాన భద్రతా నిబంధనలను మార్చాలని కూడా కేంద్రం భావిస్తోంది.

### 9 రోజుల్లో రూ.600 కోట్ల నష్టం

తొమ్మిది రోజులుగా కొనసాగుతున్న బాంబు బెదిరింపుల కారణంగా విమానయాన సంస్థలకు రూ.600 కోట్ల మేర నష్టం వాటిల్లి ఉంటుందని విమానయాన సంస్థల మాజీ అధికారులు అంటున్నారు. దేశీయ విమానాలకైతే నష్టం సుమారుగా రూ.1.5 కోట్ల చొప్పున, అంతర్జాతీయ సర్వీసులకైతే రూ.5 కోట్ల నుంచి రూ.5.5 కోట్ల వరకు నష్టం ఉంటుందని చెప్పారు. దేశీయ, అంతర్జాతీయ విమానాలకు కలిపి సగటున రూ.3.5 కోట్ల మేర నష్టం ఉంటుందని, ఈ లెక్కన 170 విమానాలకు కలిపి ఈ నష్టం రూ.600 కోట్ల వరకు ఉంటుందని వారు అంచనా వేశారు. ఎయిర్ పోర్టులో పార్కింగ్ చార్జీలు, ఇంధనం వంటి ప్రత్యక్ష ఖర్చులతోపాటు ఇతర విమానాల షెడ్యూళ్లపై పడే పరోక్ష ప్రభావాన్ని కూడా లెక్కించాల్సి ఉంటుందన్నారు. ఇందులో చిన్న, పెద్ద విమానాలు, వాటి ప్రయాణ వ్యవధిని బట్టి కూడా నష్టం వేర్వేరుగా ఉంటుందని చెప్పారు.

# ‘హాన్’ను ఎలా పునరుద్ధరించారు?

పరిశీలించింది. సియోల్‌లోపాటు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి వచ్చిన వ్యర్థ జలాలను ఈ కేంద్రాలు శుభ్రపరుస్తాయి. రోజుకు 16.3 లక్షల లీటర్ల మురుగునీటితోపాటు 4 వేల కిలోలీటర్ల వ్యర్థాలను శుద్ధి చేస్తాయి. ఈ సామ ర్థ్య ం ప్రపంచంలోనే 9వ అతిపెద్ద ప్లాంటుగా గుర్తింపు పొందింది. ఇదే కేంద్రంలో హాన్ నది నీటి స్వచ్ఛతను కూడా ఎప్పటికప్పుడు పరిశీలిస్తారు.

### ప్రతిపక్షాలు సహకరించాలి

మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు అమలయ్యేందుకు ప్రతిపక్ష పార్టీలు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. సియోల్ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధిలో మూసీని భాగం చేయాలని తమ ప్రభు త్వం భావిస్తోందన్నారు. నిర్వాసితులకు ఎలాంటి కష్టం రానివ్వబోమని.. పునరావాసంతోపాటు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పొన్నం హామీ ఇచ్చారు. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి తలపెట్టిన మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుతో హైదరాబాద్ మరో సియోల్ నగరంగా రూపాంతరం చెందుతుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

# ఇంటి పక్కనే అత్యాచారం...

# అయినా జగన్ పట్టించుకోలేదు: అనిత

అమరావతి, అక్టోబరు 22 : ‘జగన్ సీఎంగా ఉండగా తన ఇంటికి కూత వేటు దూరంలో ఒక దళిత యువతిపై కాబోయే భర్త ఎదురుగా సామూహిక అత్యాచారం జరిగితే ఆయన ఆ వైపు కూడా చూడలేదు. కాలు కదిపి పరామర్శించలేదు. నిందితులను పట్టుకోవడానికి ఏ ప్రయత్నమూ చేయలేదు. రాష్ట్రాన్ని దోచుకోవడానికి, దాచుకోవడానికే సమయం అంతా వెచ్చించాడు. పదవి పోయిన తర్వాత ఇప్పుడు పరామర్శలకు బయలుదేరడానికి సిగ్గుండాలి’ అని హోం మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. మంగళవారం ఆమె ఇక్కడ టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కేంద్ర సంస్థల నివేదిక ప్రకారం జగన్ హయాంలో రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల మీద జరిగిన ఘోరాలపై 2.04 లక్షల కేసులు నమోదయ్యాయని.. వాటిలో ఒక్కదానిపై నా ఆయన మాట్లాడలేదని.. ఏనాడూ సమీక్షలు జరపలేదని తెలిపారు. 21 రోజుల్లో శిక్షలు అంటూ చట్టబద్ధత లేని దిశ చట్టం గురించి పనికిమాలిన ఉపన్యాసాలు ఇచ్చారని దుయ్యబట్టారు.



# సీఎం సహాయనిధికి రూ.18.69 కోట్లు

## డిప్యూటీ సీఎం భట్టికి చెక్కును అందిస్తున్న విద్యుత్ ఉద్యోగులు

హైదరాబాద్, అక్టోబరు 22 : వరద బాధితుల సహాయార్థం రూ.18.69 కోట్ల సహాయాన్ని విద్యుత్ ఉద్యోగులు ప్రభుత్వానికి అందించారు. సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మంగళవారం కలిసి రాష్ట్రవ్యాప్తంగా నాలుగు విద్యుత్ సంస్థల్లో ఉన్న 70 వేలమంది ఉద్యోగులకు చెందిన ఒక రోజు మూలవేతనం రూ.18.69 కోట్లను చెక్కు రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి, ట్రాన్స్‌కో/జెన్‌కో సీఎండీ సందీపకుమార్ సుల్తానియా, దక్షిణ డిస్కమ్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ, ట్రాన్స్‌కో జేఎండీ చెరుకూరి శ్రీనివాసరావు, విద్యుత్ సంఘాల ప్రతినిధులు సాయిబాబు, శ్రీధర్, శివాజీ, రత్నాకర్‌రావు, సచ్చిదానందం తదితరులు ఉన్నారు.

# కుల, మత రహిత కాలమ్ ఉండాల్సిందే

## 2017లో దాఖలైన పిల్‌లో విచారణ ముగించిన హైకోర్టు ధర్మాసనం

హైదరాబాద్: ప్రభుత్వ సర్టిఫికెట్లు, పాఠశాలలో చేరే ముందు సమర్పించే దరఖాస్తులో కుల, మత రహిత కాలమ్ ఉండాల్సిందేనని సర్కార్‌ను హైకోర్టు ఆదేశించింది. కులం, మతం వద్దనే హక్కు ప్రజలకు ఉందని అభిప్రాయపడింది. కుల, మత విభాగాలను దరఖాస్తులో నింపనంత మాత్రాన అవి తిరస్కరణకు గురికావని పాఠశాల విద్యాశాఖ సమర్పించిన కౌంటర్ అఫిడవిట్‌ను పరిశీలనలోకి తీసుకుంటున్నామని స్పష్టం చేసింది. 2010, 2021లోనూ రిట్ పిటిషన్లు దాఖలు చేసి కోర్టును ఆశ్రయించిన పిటిషనర్లు ఇప్పటికే ఉపశమన ఆదేశాలు పొందారని పేర్కొంది. బాధిత వ్యక్తులు అవసరమైతే తదుపరి నష్టపరిహారాన్ని కోరే హక్కు కలిగి ఉంటారని వ్యాఖ్యానించింది. పాఠశాల విద్యాశాఖ స్పష్టమైన వైఖరితో తదుపరి చర్యలు అనవసరమని పేర్కొంటూ పిల్‌లో విచారణ ముగిస్తున్నామని చెప్పింది. జనన ధ్రువపత్రం నుంచి మరణ ధ్రువపత్రం వరకు అన్నింటిలో ‘కులం, మతం లేదు’ అనే స్టేటస్ కోరుకునే వారిని గుర్తించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తులు చేసినా ప్రభుత్వం నుంచి స్పందన లేదంటూ డీవీ రామకృష్ణారావు, ఎస్ క్లారెన్స్ కృపాళిని తదితరులు 2017లో హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాస్‌రావు ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఇలాంటి పిటిషన్లు గతంలో దాఖలయ్యాయని, కులం, మతాన్ని పేర్కొనడం, వదులుకోవడంపై స్వేచ్ఛ ఉందని పాఠశాల విద్య డైరెక్టర్ అండ్ కమిషనర్ తరపున దాఖలు చేసిన కౌంటర్‌లో పేర్కొన్నారని చెప్పింది. మతం, కులం వివరాలు పేర్కొననంత మాత్రాన పిల్లలకు పాఠశాలల్లో ప్రవేశం నిరాకరించబడదని స్పష్టం చేసింది. దీంతో విచారణ ముగిస్తున్నట్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

# అవమానాలు చాలు.. ఇకనైనా బతకనివ్వండి

ప్రశ్నార్థకంగా మారింది. ఎన్నో అవమానాలు తట్టుకుంటున్నాం. ఇక ఓపిక లేదు. బీఆర్ఎస్ దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొని, తట్టుకొని నిలబడితే.. ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇబ్బందికరంగా మారింది. పార్టీ ఫిరాయింపులు ప్రోత్సహించడంతో ఈరోజు జగిత్యాలలో ఎలాంటి పరిస్థితులున్నాయో ఈ ఘటన ద్వారా తెలుస్తుంది. మానసిక అవమానాలకు గురయ్యాం. అది చాలదన్నట్టు భౌతికదాడులకు తెగబడుతున్నారు’అంటూ జీవన్‌రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.

### కాంగ్రెస్ ప్రభుత్వమా? బీఆర్ఎస్ ప్రభుత్వమా?

ఇప్పుడు తాము కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నామో.. లేక బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నామో అర్థం కావడం లేదని జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పార్టీలకు నైతిక విలువ లు ఉండాలని సూచించారు. గతంలో కేసీఆర్ ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయాలని చూ సి ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నారని, ఆయన పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు.

### మా స్థానం ప్రశ్నార్థకం

కాంగ్రెస్ పార్టీలో ఎన్నో అవమానాలు ఎదుర్కొంటున్నామని, భౌతిక దాడులు చేస్తున్నారని, నాటి టీఆర్ఎస్.. ఈనాటి కాంగ్రెస్ ముసుగులో ఉందని జీవన్‌రెడ్డి అన్నారు. మానసిక వేదనకు గురవుతున్నామని, కార్యకర్తలు కూడా నిరాశలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



## గట్టుపల్లి వీరాంజనేయ స్వామివారి అభిషేక కార్యక్రమంలో...అందెల శ్రీరాములు

### హిందువులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు -

### హిందువులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదు

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ) .. అక్టోబర్ 22 = మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ గట్టుపల్లి లోని ప్రసిద్ధిగాంచిన వీరాంజనేయ స్వామి ఆలయంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి స్వామివారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఎంతో మహిమ గలిగిన ఆలయ ప్రాంగణంలో ఒక అన్యమతస్తుడు మేకను బలిచ్చి ఆలయ ప్రాంగణాన్ని అపవిత్రం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ ప్రక్షాళనలో భాగంగా ఈరోజు అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించామని తెలియజేశారు. అదేవిధంగా హిందువులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని తెలిపారు. నియోజకవర్గంలో హిందువులకు ఇంత అన్యాయం జరుగుతున్న కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీల నాయకులు ఇప్పటివరకు స్పందించకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని, హిందువులంతా వారిని గమనిస్తున్నారని సమయం వచ్చినప్పుడు వారికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పాపయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్ అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్ , జిల్లా బీజేవైఎం అధ్యక్షులు యదీష్, మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, మండల అధ్యక్షులు మాధవచారి, బిజెపి నాయకులు శ్రీనివాస్ యాదవ్, యువ మోర్చా అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, విశ్వహిందూ , బజరంగ్ దళ్, వివిధ క్షేత్ర నాయకులు, హిందూ బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## ఫీజు బకాయిలు విడుదల చేయాలని యాదాద్రి కలెక్టరేట్ ముట్టడి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి కలెక్టరేట్ SC,ST, BC,EBC మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సినటువంటి ?7,500 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ ఆర్ కృష్ణన్న పిలుపుమేరకు బీసీ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలో యాదాద్రి కలెక్టరేట్ ముట్టడించిన వేలాది మంది విద్యార్థులు ర్యాలీగా వచ్చే తరుణంలో పోలీసులకు విద్యార్థులకు స్వల్ప తోపులాట జరిగింది ముఖ్య నాయకులతో డిప్యూటీ కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు 7500 కోట్లను వెంటనే విడుదల చేయాలి చదువుకునే ప్రతి విద్యార్థికి 20వేల స్కాలర్షిప్ ఇవ్వాలని కాలేజీ ఫీజులను ప్రభుత్వమే పూర్తిగా భరించాలి జీవో నెంబర్ 29 ను రద్దు చేసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 ల ఉద్యోగాలను భర్తీ చేయాలి అన్నారు ఈ సమావేశంలో వట్టెం మధు ,కరుణాకర్ రెడ్డి, ఎత్తరి చందు,భూక్య బాలాజీ నాయక్,నల్ల గుణవర్ధన్, జ్ఞాన్,జస్వంత్, ఉపేందర్,మనసా ,శంకర్, నవీన్,వాసు, శిరీష,రమాదేవి ఉషాశ్రీతదితరులు పాల్గొన్నారు,



## బడంగ్ పేట్ పలు డివిజన్ లకు చెందిన డ్రైనేజీ నిర్మాణం పనులను ప్రారంభించిన...మేయర్

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ) .. అక్టోబర్ 22 = మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 30, 31, 32 వ డివిజన్ లకు చెందిన డ్రైనేజీ నిర్మాణం పనులను టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భీమిడి స్వప్న జంగారెడ్డి, కాలని వాసులు కొండ శ్రవణ్ కుమార్ యాదవ్, శ్యాంసుందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సరోజ, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి అండగా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి.ఊర్కొండ అక్టోబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి:–ఊర్కొండ మండల రాచాలపల్లి కాల్య తండా కి చెందిన పత్లవాత్ బదిలీ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. బిజెపి ఊర్కొండ మండల నాయకులు ద్వారా ఈ విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు, నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, కరాటి అసోసియేషన్ చైర్మన్, ముచ్చర్ల జనార్దన్ రెడ్డి వారి ఆత్మకు శాంతి కలగాలని తెలిపి తక్షణ ఆర్థిక సహాయం రూ "5000 రూపాయలు రాచాలపల్లి కాల్య తండ నాయకుల ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రవి నాయక్, దేవేందర్ నాయక్,కిషన్ నాయక్, రమేష్ నాయక్, దాసు నాయక్,శివా నాయక్, మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణ ఖాళీ స్థలాల చుట్టూ కంచె నిర్మించాలి

### -సిఐటీయు బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి -



మందమర్రి అక్టోబర్ 22: వార్త మిర్రర్ ప్రతినిధి క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణికి సంబంధించిన విలువైన భూములను కబ్జాదారుల నుండి కాపాడుకొని సంస్థకు చెందిన ఖాళీ స్థలాల చుట్టూ కంచే నిర్మించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటీయు) బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి కోరారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రామకృష్ణాపూర్ లోని జయశంకర్ విగ్రహం వద్ద సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) ఆఫీసు పక్కన గల సింగరేణి స్థలంపై 22వ కౌన్సిలర్ భర్త గత రెండు మూడు సంవత్సరాలుగా కన్నేసి గతంలోనూ కబ్జా కొరకు ఫోల్స్ పాతారని దీనిని గ్రహించిన సింగరేణి యాజమాన్యం వెంటనే స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేయడం జరిగిందని అన్నారు.తాజాగా మళ్లీ ఖాళీ స్థలంలో చుట్టుపక్కల ప్రజలు, కార్మికులు అడుగుతున్నారని సాకుగా చూపుతూ రోడ్డు వేయిస్తామని చెబుతూ పెద్ద చెట్లను కూల్చివేయడంతో అవి కంపెనీకి చెందిన సెప్టిక్ ట్యాంక్ పై పగిలి ధ్వంసం అయ్యాయని దీని మూలంగా కార్మిక కుటుంబాలు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఖాళీ స్థలం యూనియన్ ఆఫీసు పక్కన ఉండడంతో యూనియన్ పై బురదజల్లేలా మాట్లాడడం సరైంది కాదని ఆయన మండి పడ్డారు. గతంలో ఒక యూనియన్ కు మద్దతుగా ప్రచారం చేసిన సంగతి గుర్తుంచుకోవాలని, ఒక సిద్ధాంతం అనేది లేకుండా గెలిచిన పార్టీలలో తిరుగుతూ కార్మిక సంఘాన్ని తక్కువ చేసి మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ఖాళీ స్థలాల చుట్టూ ఫెన్సింగ్ వేసి సంస్థ స్థలాలను పరిరక్షించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు ఐలయ్య ఆర్గనైజర్ ఎన్ శ్రీధర్ లు పాల్గొన్నారు.

# సమీకృత వ్యవసాయ విధానంపై అవగాహన



మందమర్రి అక్టోబర్ 22: వార్త మిర్రర్ ప్రతినిధి

వ్యవసాయ కళాశాల విద్యార్థులకు సమీకృత వ్యవసాయ విధానం, డ్రోన్ సాంకేతిక విధానంపై మండల వ్యవసాయ అధికారి గాదర్ల కిరణ్మయి,ఏఈవోలు ముత్యం తిరుపతి, సయిండ్ల కనకరాజులు అవగాహన కల్పించారు. మంగళవారం మండలంలోని బొక్కలగుట్ట గ్రామంలోని ఎడ్ల రాజలింగు సమీకృత వ్యవసాయ క్షేత్రంలోప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, జగిత్యాల, ప్రాంతములోని సిరిసిల్ల కళాశాలలకు చెందిన కృషి అనుభవ విద్యార్థులకుసమీకృత వ్యవసాయ విదానం పై అవగాహన కల్పించారు. సమీకృత వ్యవసాయ విధానంలో వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి,చేపల పెంపకం, కోళ్ళు ,తేనెటీగల పెంపకం వంటి చిన్నతరహా పరిశ్రమలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ విదంగా సమీకృత విధానంలో వ్యవసాయం చేయడం ద్వారా రైతుకు ఎక్కువ నికర ఆదాయంతో పాటు నష్ట భయం తగ్గుతుందని తెలిపారు.వ్యవసాయ వ్యర్థాలను పశువుల మేతకు, అదే విదంగా పశువుల పేడను పంటలకు ఎరువులుగా వినియోగించుట ద్వారా పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకోవచ్చని సూచించారు.రైతులకు సమీకృత వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం సారంగపల్లి గ్రామములోని నాగమల్లేశ్ కు చెందిన పొలంలో డ్రోన్ పరికరం ద్వారా పురుగు మందుల పిచికారి పై ప్రదర్శనాత్మక అవగాహన కల్పించారు.ఈ విధానం ద్వారా కేవలం పది లీటర్ల నీటిని వాడి కేవలం ఆరు నిమిషాల్లో ఒక ఎకరా విస్తీర్ణంలో పురుగు మందులు పిచికారి చేసుకోవచ్చునని తెలిపారు.తక్కువ ఖర్చుతో,తక్కువ సమయంలో పురుగుమందుల పిచికారికి ఈ డ్రోన్ సాంకేతికత చాలా ఉపయోగ పడుతుందని తెలిపారు. విద్యార్థులు తిరుపతి, శ్రీధర్, నవితేజ,శ్రీచరన్, విపిన్ లు పాల్గొన్నారు.

# మాలల మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

### -జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు ఈద లింగయ్య-



మందమర్రి అక్టోబర్ 22: వార్త మిర్రర్ ప్రతినిధి ఎస్సి వర్గీకరణను వ్యతిరేకిస్తూ దళితుల ఐక్యత కోసం భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు ఈనెల 25 నుండి నవంబర్ 30 వరకు నిర్వహించనున్న మాలల మహా పాదయాత్రను విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు ఈద లింగయ్య కోరారు. మంగళవారం మండలంలోని బొక్కలగుట్ట,పులిమడుగు , అందుగులపేట గ్రామ పంచాయతీలలో మహా పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గత ఆగస్టులో ఇచ్చిన ఎస్సీ ఎస్టీ వర్గీకరణ తీర్పు అంబేద్కర్ ఆశయాలకు గొడ్డలి పెట్టని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సి ఎస్టీ వర్గీకరణ రాష్ట్రాల పరిధిలో చేసుకోవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్ లైన్స్ రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో మాలల జనాభా తక్కువని ఆశాస్త్రీయ అసంబద్ధ లెక్కలు చూపిస్తూ రాజకీయ పార్టీలను ప్రభుత్వాలను ఒకవర్గం వారు బ్లాక్ మెయిల్ చేస్తూ సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తుందని ఆయన మండి పడ్డారు.దేశంలోని మనువాదులు అందరు కలిసి దళితులను విభజించాలని చూడడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని దీనిని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని ఆయన కోరారు. ఆగస్టు 1 2024 ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. మండలంలోని మాల సోదరులు ఈనెల 25 నుండి చేపట్టనున్న చేపట్టనున్న మహా పాదయాత్రను అధిక సంఖ్యలో మాలలు,అనుబంధ కులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కార్యదర్శి భోగే రాజన్న, కోశాధికారి కల్లు శంకర్, నాయకులు నీలం శ్రీనివాస్, మేడ రాజన్న,సుధమల్ల అజయ్,వేముల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి డిఎన్ఆర్ ఆర్థిక చేయూత

కల్వకుర్తి.ఊర్కొండ అక్టోబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి:–ఊర్కొండ మండలంలోని రాచాలపల్లి పరిధిలోని కాల్య తండాకు చెందిన పాత్లవత్ బదిలీ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ"5000 అందజేశారు. మృతురాల కుటుంబానికి భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటానని భరోసానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపి నాయక్, నాయకులు మధురెడ్డి, శివారెడ్డి, హరీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## టీఎన్జిఓ ఫోరం జిల్లా సంయుక్త కార్యదర్శిగా గాయత్రి

మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 22:– తెలంగాణ నాన్ గెజిటెడ్ పంచాయతీ కార్యదర్శుల ఫోరం సంయుక్త కార్యదర్శిగా మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా సోమిడి గాయత్రి, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఉట్లపల్లి కార్యదర్శి పి. యాదగిరిని నియమిస్తూ ఫోరం ఉపాధ్యక్షుడు, ఎన్నికల అధికారి కె. దశరథ ఆదేశాలు జారీ చేశారు. వీరు ఆయా పదవుల్లో 3 ఏళ్లపాటు కొనసాగుతారని తెలిపారు. వారి ఎన్నిక పట్ల పలువురు కార్యదర్శులు హర్షం ప్రకటించారు. కార్యదర్శుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు అన్నారు

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



కల్వకుర్తి అక్టోబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి:– కల్వకుర్తి మండలం మార్చాల గ్రామ శివారులో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.తెల్లవారుజామున సుమారుగా ఒంటి గంటకు గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందినట్లు కల్వకుర్తి ఎస్.ఐ మాధవ రెడ్డి తెలిపారు. మృతుని వయస్సు సుమారు 28 సంవత్సరాల నుండి 33 సంవత్సరాల మధ్య ఉంటుందని పేర్కొన్నారు.సమాచారం అందిన వెంటనే పోలీసులు మృతదేహాన్ని కల్వకుర్తి ఆసుపత్రికి తరలించి మార్చురిలో ఉంచినట్టు తెలిపారు. మృతిని వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదని పోలీసులు వెల్లడించారు. పై ఫోటో లోని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించిన వెంటనే కల్వకుర్తి పోలీసులకు సమాచారం అందించాలని ఎస్.ఐ మాధవ రెడ్డి తెలిపారు.



## కల్వకుర్తిలో ఘనంగా గ్యార్వీ పండుగ వేడుకలు

కల్వకుర్తి అక్టోబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి:– అన్ని దానాలలో కెళ్ళ గొప్ప దానం అన్న దానం మని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,లు పేర్కొన్నారు. గ్యార్వీ పండుగ పురస్కరించుకొని మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని జెఎన్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యార్వీ మాసంలో ముస్లీం సోదరులు కుల మతాలకతీతంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అంతకంటే ముందు జేఎన్ యూత్ సభ్యులు కూరగాయల మార్కెట్ రోడ్డు నుండి భారీ ర్యాలీతో పట్టణంలోని మహబూబ్ సుభాని దర్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్,ఎస్సై మాధవరెడ్డి,కౌన్సిలర్లు షానవాజ్ ఖాన్,షేక్ ఏజాస్, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి, ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్,నాయకులు మసూద్,రేష్మ బేగం,ఖాదర్, జమ్ముల శ్రీకాంత్, సంతుయాదవ్,జేఎన్ యూత్ సభ్యులు జహీర్,సాజిద్, మహమూద్, ఇంతియాజ్,సల్లు,ఇలియాస్,ఫిరోజ్,సొహెల్, షారు,రియాజ్,షఫీ,తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్



## విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలోలిగట్టుపల్లి వీరాంజనేయ స్వామివారికి అభిషేకం

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ) .. అక్టోబర్ 22 = మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ గట్టుపల్లి లోని ప్రసిద్ధిగాంచిన వీరాంజనేయ స్వామి ఆలయంలో హిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బజరంగ్ దళ్ మహేశ్వరం జిల్లా కన్వీనర్ ఎర్ర రాఘవేందర్ కట్టర్ హిందూ మరియు విశ్వహిందూ పరిషత్ మండల కార్యదర్శి మండల రాజు మాట్లాడుతూ ఎంతో మహిమ గలిగిన ఆలయ ప్రాంగణంలో ఒక అన్యమతస్తుడు మేకను బలిచ్చి ఆలయ ప్రాంగణాన్ని అపవిత్రం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ ప్రక్షాళనలో భాగంగా ఈరోజు అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించామని తెలియజేశారు. అదేవిధంగా హిందువులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని తెలిపారు. నియోజకవర్గంలో హిందువులకు ఇంత అన్యాయం జరుగుతున్న ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని, హిందువులంతా వారిని గమనిస్తున్నారని సమయం వచ్చినప్పుడు వారికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి జిల్లా కార్యదర్శి మండల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు సిద్దు, బజరంగ్ దళ్ ఈరోజు జిల్లా సహా కన్వీనర్ గంగపురం శివకుమార్, సహా కన్వీనర్ మండల ఈశ్వర్ కందుకూర్ మహేశ్వరం అమీర్పేట్ శంషాబాద్ సంబంధించిన విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ అధ్యక్షులు కార్యదర్శులు మరియు గ్రామస్థాయి కార్యకర్తలు మరియు ఆర్ ఎస్ ఎస్ , ఏబీవీపీ , హిందూ వాహిని, బిజెపి నాయకులు బి ఆర్ ఎస్ మరియు వివిధ క్షేత్ర నాయకులు, హిందూ బంధువులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హిమాచల్ ప్రదేశ్ ధర్మశాల నేషనల్ అడ్వెంచర్ ట్రైనింగ్ లో జగిత్యాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 22

2024 శాతవాహన విశ్వవిద్యాలయం నుంచి నేషనల్ అడ్వెంచర్ క్యాంపుకు వెళ్లిన ఎస్ఎస్ వాలంటీర్లలో పదిమంది కలిసి వాలంటీర్లులో జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థి ఆకుల అనూష అనే ఎన్ఎస్ఎస్ వాలంటీర్ 60 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అడ్వెంచర్ క్యాంపు ఇన్స్ట్రుమెంటల్ టీం లీడర్ గా ఎంపిక ఎంపికయ్యారు. దేశంలోని ఐదు రాష్ట్రాలు ఐదు విశ్వవిద్యాలయాల నుంచి వచ్చిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకి 60 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అడ్వెంచర్ క్యాంపు ఇన్స్ట్రుమెంటల్ టీం లీడర్ గా ఎంపికయ్యారని శాతవాహన విశ్వవిద్యాలయం తెలంగాణ రాష్ట్రానికి నేతృత్వం వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పడాల తిరుపతి తెలియజేశారు. 22 అక్టోబర్ నుండి 31 అక్టోబర్ వరకు పది రోజులపాటు ఈ అడ్వెంచర్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమం అటల్ బిహారి వాజ్పేయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ అలైడ్ స్పోర్ట్స్ లో భాగంగా బాధ్యతలు నిర్వహించారు. మంగళవారం రోజు అనగా 22 అక్టోబర్ పది రోజుల్లో భాగంగా మొదటి రోజు రిజిస్ట్రేషన్ ఇనాగరల్ కార్యక్రమం తో పాటు శిక్షణలో ఏ విధంగా వాలంటీర్లు నడుచుకోవాలని, అడ్వెంచర్ ట్రైనింగ్ ఏ విధంగా ఉంటుంది అనేటువంటి విషయాలను అడ్వెంచర్ ట్రైనింగ్ ఇన్స్ట్రక్టర్స్ తెలియజేశారు. మధ్యాహ్నం రోప్ త్రాడు ట్రైనింగ్ కి సంబంధించిన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణలో శాతవాహన విశ్వవిద్యాలయం నుంచి ఐదుగురు అబ్బాయిలు ఐదుగురు అమ్మాయిలు వివిధ డిగ్రీ కళాశాలను మరియు విశ్వవిద్యాలయం నుంచి వెళ్లి వారి యొక్క ఆసక్తిలను కనబరచడం జరిగింది. వివిధ రకాల త్రాడులు ( డైనమిక్ రోపు, స్టాటిక్ రోపు)వాటిని ఏ విధంగా ముడులు వేయాలి, ఆ ముడులు ఏ విధంగా విడదీయాలి. (థమ్ నోడ్, మదర్ నోడ్, గైడ్ మెన్ నోడ్) అనే అంశాలను కూడా శిక్షణలో భాగంగా తెలియజేశారు.



## ఎల్ వో సి చెక్కును బాధితుడికి అందించిన ఎమ్మెల్యే.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి,అక్టోబర్ 22.

జగిత్యాల జిల్లాకోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన కే భూమయ్యకు మంజూరైన రెండు లక్షల రూపాయలు విలువగల ఎల్ వో సి చెక్కును బాధితుడికి అందించిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్.




## చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం ఆత్మీయ సమ్మేళనం

కాప్రా,వార్త మిర్రర్,అక్టోబర్ 22:చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం యాప్రాల్ డివిజన్ సంయుక్తంగా ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. బంధువుల మధ్య ఐక్యత పెంపొదిచాలనే తపనతో హైద్రాబాద్ లో ఉన్న చాత్తాద బంధువులను ఏకం చేయాలని మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తులసి జనార్దన్ స్వామి, పేరంబుదూర్ రంగనాథ్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు.ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు అశ్వాపురం వేణుమాధవ్ కార్యవర్గ సభ్యులు,ఆత్మీయ అతిధిగా రామానుజ ఫిలాసఫికల్ చైర్మన్ మాచవరం వెంకటేశ్వర్లు, రాష్ట్ర పూర్వ అధ్యక్షురాలు బెల్లంకొండ పద్మావతి, హైదరాబాద్ అధ్యక్షులు వరయూరి రవీందర్,కార్యవర్గం,డివిజన్ అధ్యక్షలు,రంగారెడ్డి అధ్యక్షులు కుమార్, కార్యవర్గం వారి డివిజన్ అధ్యక్షులు,మేడ్చల్ జిల్లాఅధ్యక్షులు తులసి జనార్దన్ స్వామి కార్యవర్గం,డివిజన్ అధ్యక్షులు18 డివిజన్ల సభ్యులంతా ఆప్యాయంగా పలకరించుకుంటూ చాత్తాద వైష్ణవ కులం ఐక్యత పెరగాలనే సదుద్దేశం తో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా పేదవారికి చెక్కుల పంపిణీ, బట్టలు పంపిణీ చేసారు.అలాగే కవులకు,సంఘానికి సేవ చేసిన మహిళామణులకు,సంఘ సేవ చేసిన వారికి సన్మానాలు చేశారు.

దేవరకొండ అక్టోబర్ 22 వార్త మిర్రర్ :

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే గారి అధికారిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దేవరకొండ, డిండి, కొండమల్లె పల్లి, నెరేడుగొమ్ము మండలాలలోని పలువురు గ్రామానికి చెందిన 116 మంది లబ్ధిదారులకు మంజూరైన ఒక్కొక్కరికి 100116 రూపాయల చొప్పున కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే లినేనావత్ బాలు నాయక్ గారు.అనంతరం ఎమ్మెల్యే ని పలువురు నాయకులు, అధికారులు శాలువాతో సత్కరించారు.రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు.అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 224 మందికి గాను 52 లక్షల రూపాయల విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేయడం జరిగింది.నిరుపేదలు ఆసుపత్రిలో ఆపద కాలంలో ఖర్చుపెట్టిన సొమ్మును ముఖ్యమంత్రి దయంత హృదయంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తిరిగి చలిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి,మాజీ పట్టణ అధ్యక్షులు పున్న వెనకటేశ్వర్లు,ఎంపీపీ జాని యాదవ్,ముత్యాల సర్వయ్యా,మండల పార్టీ అధ్యక్షులు యునూస్, శ్రీధర్ రెడ్డి, బద్య



నాయక్, వేమాన్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వెణుధర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్,మాజి మార్కెట్ చైర్మన్ శిరంథాస్ కృష్ణయ్య,కోరేట్ల మాజి సర్పంచ్ మల్లా రెడ్డి,మాజి ఎంపీటీసీ జీవన్ రెడ్డి, మహాలక్ష్మయ్య , మంజుల మోతిలాల్ నాయక్,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కోర్ర రాంసింగ్ నాయక్, సాయి రాథోడ్, బాబు రామ్ నాయక్,సుభాష్ నాయక్, వైఎస్ కరుణాకర్, కో ఆప్షన్ సభ్యులు సాదిక్, కాంగ్రెస్ పున్నబొయిన సైదులు,పార్టీ నాయకులు భరత్,ఆర్డీఓ శ్రీరాములు,తహసీల్దార్లు శ్రీరాములు,సంతోష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి,అక్టోబర్ 22 జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని,వరి కొనుగోలు కేంద్రాలను మంగళవారము ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, ప్రారంభించినారు. నాగుల పేట, సంగెం, వెంకటాపూర్, గుమ్లాపూర్, మోహన్ రావు పేట , చిన్న మేట్ పల్లి, మాదాపూర్, పైడిమడుగు జోగినిపల్లి, కల్లూరు సర్పరాజు పల్లి, ధర్మారం. ఐలాపూర్, గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు లేకుండా జరపాలనికోరారు.ఈ కార్యక్రమంలో దారిశెట్టి రాజేష్ తోట నారాయణ, చీటీ వెంకట్రావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, సింగిల్విండో చైర్మన్లు, ఎంపీడీవో రామకృష్ణ , ఎంపీవో శంకర్ , వ్యవసాయ విస్తారణ అధికారులు పంచాయతీ కార్యదర్శులు ,సీసీలు, వివోఏలు, మహిళా సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు.



## యాదాద్రి ఆలయలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణ రాతి శిల్ప సౌందర్యాన్నివీక్షించిన ఎమ్మెల్సీ ఎగే మల్లేష్, భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ ఇంచార్జ్ క్యామ మల్లేష్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ్మ స్వామి ని దర్శించుకుని ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాదాద్రి ఆలయ రాతి శిల్ప సౌందర్యం వీక్షించిన తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేష్ ,కురుమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ , యాదాద్రి రాతి శిల్ప సౌందర్యం, శతాబ్దానికి ల్యాండ్ మార్క్ యాదాద్రి అన్నారు స్వామివారి దర్శనానికి దేశంలో మూలల నుంచి రావడం యాదాద్రి తెలంగాణ తిరుమల అని అన్నారు లక్ష్మీనరసింహస్వామి నీ దర్శించుకుంటే రాష్ట్ర ప్రజలకు శుభం కలుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం నాయకులు స్వామి వారిని ధర్శించుకున్నారు.



## ముంత రాములు మృతి బాధాకరం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

డిండి అక్టోబర్ 22 వార్త మిర్రర్ :

డిండి మండలం కామేపల్లి గ్రామానికి ముంత రాములు చెందిన మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం డిండి మండలం కామేపల్లి గ్రామంలో రాములు మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాములు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాములు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట గొడుగు వెంకటయ్య, గెలవయ్య, బొడ్డుపల్లి కృష్ణ,సైదులు, బాలయ్య,కృష్ణయ్య,శివ,తదితరులు ఉన్నారు.



## దేవరకొండ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు

దేవరకొండ అక్టోబర్ 22 వార్త మిర్రర్ :

భారతీయ జనతా పార్టీ దేవరకొండ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి శ్రీ ఆకారపు రమేష్ పాల్గొని వారు మాట్లాడుతూ భారతదేశంలో భారతీయ జనతా పార్టీని బలపరచడం కోసం నరేంద్ర మోడీ నాయకత్వాన్ని సమర్థించి ఈ దేశంలో బలమైన రాజకీయ పార్టీగా పాలని ఉద్దేశంతో దేశవ్యాప్తంగా బిజెపి సభ్యత డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది భాగంగానే ఈరోజు దేవరకొండ పట్టణంలో షాప్ టు షాప్ తిరుగుతూ సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతల వెంకటేష్ యాదవ్ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నారాయణరావు చండీశ్వర్ ,బిజెపి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ జల్దా భాస్కర్, అసెంబ్లీ కన్వీనర్ చిత్రాల నాగేంద్ర, పట్టణ అధ్యక్షులు పగిళ్ల రామ్, బాలు తదితరులు పాల్గొన్నారు.



## మర్పల్లి మండల మార్కెట్ చైర్మన్ నీ ఘనంగా సన్మానించిన సఫైర్ అపార్ట్మెంట్ వాసులు.

శంకర్పల్లి, అక్టోబర్ 22 (వార్త మిర్రర్) శంకర్పల్లి మండల పరిధి మోకిల గ్రామంలో సఫైర్ అపార్ట్మెంట్ వాసులు అందరూ కలిసి మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ నన్ను మార్కెట్ కమిటీ చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రజలందరికీ రుణపడి ఉంటాను తెలిపారు. ప్రజాసేవ చేయడమనేది ఎన్నో జన్మల పుణ్యఫలం అని తెలిపారు. నన్ను ఎన్నుకున్న ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, సదా మీ సేవలో ఉండి వ్యవసాయానికి సంబంధించిన అన్ని రకాలుగా సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ప్రెసిడెంట్ మాణిక్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గోవింద్, యూత్ ప్రెసిడెంట్ విజయ్, మహిపాల్ రెడ్డి, అంజిరెడ్డి,రామన్న, సుధాకర్, సురేష్, ఉత్తం, చరణ్, ఈశ్వర్, చందు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా పెనపహాడ్ మండలం మాసారం గ్రామం వాసి కి ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 22... సూర్యాపేట జిల్లా పెనపహాడ్ మండలం మాసారం గ్రామం కి చెందిన ఇటికల రాఘవ చైతన్య ఉస్మానియా యూనివర్సిటీ నుంచి కామర్స్ డిపార్ట్మెంట్ లో డాక్టరేట్ పట్టా అందుకున్నారు. టాలెంట్ మానేజ్మెంట్ : అన్ ఎంపిరికాల్ స్టడీ అఫ్ టాలెంట్ రేటెన్షన్ స్ట్రాటెజిస్ అట్ సెలెక్ట్ ఫార్మాస్యూటికల్ కంపెనీస్ ఇన్ తెలంగాణ అనే అంశం పై పరిశోధన చేసినందుకు ఆయనకు డాక్టరేట్ లభించింది. ఉస్మానియా యూనివర్సిటీ డీన్ ఫాకల్టీ అఫ్ కామర్స్ సీనియర్ ప్రొఫెసర్ డి చెన్నప్ప వారి పరివేక్షణ లో పరిశోధ పూర్తి చేశారు..

## భూమి వివాద హత్య కేసు రుజువు కావడంతో తమ్మునికి యావజ్జీవ కారాగార శిక్ష, 5, వేల జరిమానా

మిర్యాలగూడ అక్టోబర్ 22:-( వార్త మిర్రర్) అన్నదమ్ముల భూమి వివాదాన్ని మనసులో పెట్టుకుని అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన అలుగుల వెంకట్ రెడ్డిని హత్య చేశారన్న ఆరోపణలు రుజువు కావడంతో నిందితుడు ఆలుగుల చిన్న జంగారెడ్డికి యావజ్జీవ కారాగార శిక్ష, రూ,5,000లు జరిమానాను మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి జి.వేణు మంగళవారం విధించారు. జూన్ 12, 2018న హతుడి భార్య అలుగుల సుజాత తన భర్త వెంకట్ రెడ్డి పొలం వద్ద చనిపోయి ఉన్నాడని హాలియ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో అప్పటి సిఐ ధనుంజయ, ఎస్ఐ సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. 19 మంది సాక్షులను విచారించారు. ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటరమణారెడ్డి వాదించగా, లైజన్ ఆఫీసర్ చెరుపల్లి సైదులు, కోర్టు పిసి కె. వెంకన్న సహకరించారు. వెంకట్ రెడ్డి, జంగారెడ్డిలు అన్నదమ్ములని పోలీసులు తెలిపారు.

# రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ ను తిట్టడమే బీఆర్ఎస్ పనిగా పెట్టుకుంది

### పాలనను విస్మరించి పదేండ్లు బీఆర్ఎస్ రాష్ట్రాన్ని లూటీ చేసింది

### దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ అక్టోబర్ 22 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండలంలోని చిన్న అడిశర్ల పల్లి గ్రామంలో %ూాజం% చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాతల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.అనంతరం ఎమ్మెల్యే ను పీఏసీఎస్చైర్మన్,డైరెక్టర్లు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని తెలిపారు. అన్నదాతలు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులను రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.పదేళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తే ఇవాళ మేము ఏం పని చేయాల్సి వచ్చేది కాదన్నారు.పదేళ్లు రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీకే దక్కుతుందని తెలిపారు. రాష్ట్రంలో మరో నాలుగు లక్షల మందికి దీపావళి తర్వాత రుణమాఫీ చేస్తామని, రైతు భరోసా విషయంలో విధి విధానాలు రూపకల్పన జరుగుతుందని అందుకే కొంత ఆలస్యం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,దేవరకొండ మార్కెట్ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, పీఏసీఎస్చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,కాసర్ల వేంకటేశ్వర్లు,మాజి ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్,కోట్ల జగదీష్,యువజన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్,మధు, పీఏసీఎస్ డైరెక్టర్లు,రైతులు, వెంకటయ్య, రైస్ మిల్ అసోసియేషన్ వెంకన్న, సుభాష్ నాయక్, డీఎస్ఓ వేంకటేశ్వర్లు డిసీఓ,ఏఓ జానకిరాం, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, మార్కెట్ సెక్రెటరీ కిరణ్, సీఈఓ తీర్పతి రెడ్డి, ఏఈఓ సురేష్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# హై కోర్టు ఆదేశాలతో జేత్యాతండాలో

# ఆరు నెలలుగా రోడ్డుకు అడ్డంగా ఉన్న గోడను కూల్చిన అధికారులు

### గ్రామంలో ఉదయం ఉద్రిక్తత- సాయంత్రం సహకారం



మిర్యాలగూడ అక్టోబర్ 22:- (వార్త మిర్రర్) -నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం లోని జేత్యాతండా గ్రామంలో రెండు కులాల మధ్య బేధాభిప్రాయాలు రావడంతో గత 40 సంవత్సరాల నుండి నడిచే రోడ్డుకు అడ్డంగా అందులో ఒక కులస్తులు గోడ కట్టారు. దీంతో గ్రామంలో కొంతకాలంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే జేత్యాతండా గ్రామంలో గిరిజన కాలనీ నుండి బీసీ కాలనీకి పురాతన రోడ్డు ఉంది. అదే రోడ్డును గత సర్పంచ్ కాలంలో సీసీ రోడ్డు వేసి అభివృద్ధి చేశారు. కాగా గిరిజనులు ఆ రోడ్డు నుండి బీసీలు నడవవద్దని రోడ్డుకు అడ్డంగా 6 నెలల క్రితం గోడ కట్టారు. బీసీ కాలనీకి వెళ్లేందుకు మరో రోడ్డు లేదు. దీంతో బీసీ కాలనీవాసులు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా సమస్య సమస్యగానే ఉండి పోయింది. సమస్య తీరకపోవడంతో గత కొన్ని నెలలుగా గ్రామంలో రెండు కులాల మధ్య అశాంతి నెలకొంది. దీంతో బీసీలు న్యాయ పోరాటానికి దిగారు. హైకోర్టులో పిటీషన్ వేయడంతో విచారణ జరిపి గోడను కూల్చి వేయాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఆదేశాలు జారీ చేసింది. కలెక్టర్ మంగళవారం రోడ్డుకు అడ్డంగా నిర్మించిన గోడను తొలగించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌ను ఆదేశించారు. సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు డీఎస్పీ కె.రాజశేఖర్‌రాజు, డీఎల్‌పీఓ రాఘవరావులు పోలీసు బందోబస్తుతో మంగళవారం ఉదయం గోడ కూల్చేందుకు గ్రామానికి వెళ్లారు. గిరిజన మహిళలు అధికారులను అడ్డుకోని గోడ కూల్చితే క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకుంటా మని బాటిళ్లు పట్టుకోని అధికారులకు తేల్చి చెప్పడంతో వారు వెనుదిరిగారు. విషయాన్ని కలెక్టర్‌కు ఫోన్‌లో వివరించగా హైకోర్టు ఆదేశాలు అమలు చేయాల్సిందేనని గట్టిగా చెప్పడంతో సాయంత్రం అధికారులు గ్రామానికి వెళ్లి ఈ విషయంలో కలెక్టర్ సీరియస్‌గా ఉన్నారని సహకరించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని నచ్చజెప్పడంతో ఎట్టకేలకు గోడ కూల్చేందుకు గిరిజనులు సహకరించడంతో జేసీబీతో గోడను కూల్చివేశారు. దీంతో గత 6 నెలలుగా వివాదంగా మారిన రోడ్డుకు అడ్డుగా ఉన్న గోడను ప్రశాంతంగా కూల్చివేయడంతో అధికారులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, సత్యనారాయణ, ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ, సీఐ కె.వీరబాబు, ఎస్ఐ లోకేష్ పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందుతున్న ప్రజాపక్షం

### ప్రజాపక్షం 6వ,వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బాలు నాయక్




దేవరకొండ అక్టోబర్ 22 వార్త మిర్రర్ అనతి కాలంలోనే అత్యంత ప్రజాధరణ పొందుతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంకై ప్రజాపక్షం దినపత్రిక నిరంతరం పనిచేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రతి అక్షరం ప్రజలకోసం అనే నినాదంతో పనిచేస్తున్న ప్రజాపక్షం తెలుగు జాతీయ దినపత్రిక 6వ, వార్షికోత్సవం సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కేక్ కట్ చేసి పత్రికా యాజమాన్యం,విలేకరులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజాపక్షం ప్రజా సమస్యలను ఎలుగెత్తి చూపుతూ ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్తూ పరిష్కారంకై వారధిగా పనిచేస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొంటుందని, ప్రజాపక్షం పత్రికలో వచ్చే వార్తల్లో ప్రాధాన్యత ఉంటుందని సమాజాన్ని మేల్కొలిపే విధంగా ప్రజాపక్షం కథనాలు ప్రచురితం కావడం గొప్ప ఒరవడికి నాంది అని అన్నారు.అనంతరం ప్రజాపక్షం ప్రతినిధులు ఎమ్మెల్యే బాలు నాయక్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి,కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాధవరెడ్డి,సీపీఐ జిల్లా నాయకులు బొడ్డుపల్లి వెంకటరమణ,తూం బుచ్చి రెడ్డి,ఎండి. మైనోద్దీన్, శ్రీరామదాసు కనకాచారి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,బొల్లె శైలేష్, నూనె రామస్వామి,నూనె వెంకటేశ్వర్లు,వేణుధర్ రెడ్డి,జాన్ యాదవ్, పున్న వెంకటేశ్వర్లు,యునుస్, రాంసింగ్,జిల్లా అధ్యక్షులు వల్లమల్ల ఆంజనేయులు, ఏఐఎస్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎనమల్ల నవీన్, జూలూరి కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాపక్షం నియోజకవర్గ ప్రతినిధి దర్శనం విష్ణు,చందంపేట మండల ప్రతినిధి బందెల ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఏకెబీఆర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను అధికారులతో పరిశీలించిన ఎమ్మెల్యే బాలు నాయక్



పీ.ఏ.పల్లి అక్టోబర్ 22 వార్త మిర్రర్ :పిఏ పల్లి మండలంలో నిర్మాణ దశలో ఉన్న ఏకెబీఆర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించి, ఏకెబీఆర్ ప్రాజెక్టు ను త్వరితగతిన పూర్తి చేయాలని ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారులను కోరిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.వచ్చే ఏడాది లోగా రైతులందరికీ సాగు నీరు అందించడమే లక్ష్యంగా పని చేయాలి అని అధికారులను ఆదేశించడం జరిగింది.కాంట్రాక్టర్లు కూడా ప్రాజెక్టు ను త్వరితగతిన పూర్తి చేయాలని అదేశించి అదేవిధంగా వారికి నిధుల కొరత లేకుండా ఇరిగేషన్ శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి .నల్గొండ పార్లమెంట్ సభ్యులు శ్రీ రఘువీర్ రెడ్డి ల సహకారం తో ముఖ్య మంత్రి వర్యులు శరేవంత్ రెడ్డి సారధ్యంలో ఏటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని కాంట్రా క్టర్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, దేవరకొండ మార్కెట్ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ తెర మణిపాల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,సింగల్ విండో వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్,మాజి ఎంపీపీ తెర సత్యనారాయణ రెడ్డి,కసిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోద్య నాయక్,ముచ్చర్ల కొండల్ యాదవ్,సత్యం యాదవ్,మాజి ఎంపీటీసి నారా యణ నాయక్,చంద్ర రెడ్డి,లాలు నాయక్,మజి సర్పంచ్ అంజయ్య, రుక్మ రెడ్డి, శంకర్ నాయక్,రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సతీష్,యువజన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, వెంకటయ్య సుభాష్ నాయక్,ఇరిగేషన్ అధికారులు డీఈ నాగయ్య, కాంట్రాక్టర్ మెగా,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ-డిండి రహదారి అడుకో గుంత గజానికో గొయ్యి

### గతుకులు,గుంతలతో వాహనదారుల్లో గుబులు

### మరమ్మతులకు నోచుకోక ప్రయాణికుల ఇక్కట్లు



డిండి అక్టోబర్ 22 వార్త మిర్రర్ :దేవరకొండ-డిండి ప్రధాన రహదారిపై అడుకో గుంత.. గజానికో గొయ్యిలా మారాయి. గతుకులు, గుంతల రోడ్లపై ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. రోడ్లపై వర్షపు నీరు నిలవడంతో ఎక్కడ గుంత ఉందో..ఏ పక్కన గొయ్యి ఉందో తెలియక వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా ఖానాపురం స్టేజి నుండి చెరుకుపల్లి గేటు వరకు అస్తవ్యస్తంగా గుంతల మయంగా ప్రధాన రహదారి. అదేవిధంగా ప్రధాన సమస్య గోనకల్ గ్రామం దాటిన తర్వాత దిండి గ్రామం శివారు వరకు అస్తవ్యస్తంగా అధ్వానంగా మారిన ప్రధాన గత కొంతకాలంగా ఏ రాజకీయ నాయకులు ఏ ప్రభుత్వాలు పట్టించుకోకుండా అలాగే వదిలేసిన రహదారిపై ప్రయాణికులు వాహనా దారులు ప్రాణం అరచేతిలో పెట్టుకొని ప్రయాణం కొనసాగిస్తున్నారు. అంతర్గత రోడ్ల దుస్థితి ఘోరంగా మారింది. చినుకు పడితే చిత్తడిగా మారి వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వర్షాలకు ఉన్న రోడ్లు దెబ్బతింటే అప్పటికే ధ్వంసమైన రహదారులు మరింత అధ్వానంగా మారాయి. కంకర తేలిన రహదారుల్లో ప్రయాణం అంటేనే వాహనదారుల్లో వణుకు వస్తోంది. రాత్రి వేళ గుంతలు పడిన మార్గాల్లో ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కంకర తేలిన రహదారుల్లో ప్రయాణం అంటేనే వాహనదారుల్లో వణుకు వస్తోంది. రాత్రి వేళ గుంతలు పడిన మార్గాల్లో ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్న చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి అధికారులు స్పందించక పోవడం పట్ల ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



## వృద్ధాప్యం, అనారోగ్యంతో ఉన్న తల్లిని ఇంటి నుండి గెంటివేసిన సుపుత్రులు

### న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన సబ్ కలెక్టర్

మిర్యాలగూడ అక్టోబర్ 22:- (వార్త మిర్రర్)కన్న కొడుకులు తల్లిని ఇంటి నుండి కొడుకులు వెళ్లగొడితే వృద్ధాశ్రమంలో చేర్పించిన మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్. కన్న కొడుకులకు ఆ తల్లి భారమైంది వృద్ధాప్యంలో అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న ఆమెను ఆదరించాల్సింది పోయి ఇంట్లో నుండి గెంటీ వేసిన అమానవీయ సంఘటన జరిగింది. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన సౌడోజు లక్ష్మమ్మకు ఇద్దరు కుమారులు నరసింహచారి, వినోద్ చారిలు ఎలక్ట్రిషియన్ గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల లక్ష్మమ్మ అనారోగ్యానికి గురికావడంతో ఆసుపత్రిలో చేర్పించిన కుమారులు ఆమె పేరు మీద ఉన్న భూమిని తనఖా బెట్టి డబ్బులు తెచ్చుకున్నారు. వాటర్ బాటిల్ నుండి లెక్క కట్టి ఆమె డబ్బులను వాడుకున్నారు. గత కొంతకాలం నుండి తిండి పెట్టకపోగా వేధింపులకు గురి చేస్తున్నారు. అంతేగాక ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన తల్లి లక్ష్మమ్మని సాదలేమని భార్యల చేత ఇంటి నుండి వెళ్లగొట్టారు. దిక్కుతోచని స్థితిలో మంగళవారం లక్ష్మమ్మ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ ను ఆశ్రయించింది. తన కొడుకులు తన ఆలన పాలన చూడకపోగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది తన కుమారులపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయవలసిందిగా కోరింది. దీంతో స్పందించిన సబ్ కలెక్టర్ ఆమెను తాత్కాలికంగా మిర్యాలగూడ మండలం అవంతిపురం వృద్ధాశ్రమంలో ఉండమన్నారు. కొడుకులను పిలిచి మాట్లాడుతానని, న్యాయం చేస్తానని చెప్పారని ఆమె తెలిపారు.



## దామరచర్ల ఐసిడిఎస్ అంగన్వాడీ కేంద్రాలకు మెటీరియల్ పంపిణీకి సిద్ధం

మిర్యాలగూడ అక్టోబర్ 22:- (వార్త మిర్రర్) -ఐసీడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని 166 అంగన్వాడి కేంద్రాలకు ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ పిల్లలకు మెటీరియల్ పంపిణీకి సిద్ధంగా ఉందని ఆ ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్. చంద్రకళ తెలిపారు. మంగళవారం మిర్యాలగూడలో ప్రాజెక్టు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో అడవిదేవులప దామరచర్ల, వేములపల్లి, మాడ్గులపల్లి, త్రీపురారం మండలాలున్నాయని వాటిలో సుమారు 251 అంగన్వాడి కేంద్రాలున్నాయని వాటిలో ప్రాధమిక పాఠశాలల ప్రాంగణంలో ఉన్న 180 అంగన్వాడి కేంద్రాలకు ప్రీ స్కూల్ మెటీరియల్ బల్లలు, మ్యాట్లు, పుస్తకాలు, దుస్తులు వచ్చాయని ఆమె తెలిపారు. త్వరలో వాటిని పంపిణీ చేస్తామని ఆమె చెప్పారు.

### అంబేద్కర్ అభయహస్తం పథకం వెంటనే ప్రారంభించిలి.

### టి.ఎమ్.ఎస్.ఎస్ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఉదరి రాకేష్ మాదిగ



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 22

చౌటుప్పల్ మండల కేంద్రంలో టి.ఎమ్.ఎస్.ఎస్ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఉదరి రాకేష్ మాదిగ మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడుస్తున్న నేటికీ అంబేద్కర్ అభయ హస్తం పథకం కింద దళిత సామాజిక అభివృద్ధి కి నిధులు విడుదల చేయలేదు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిధులు త్వరగా విడుదల చేయాలి అని రాకేష్ మాదిగ డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాల నుండి దళిత బంధు పథకం కొరకు బడ్జెట్ 17.700 కోట్ల నిధులను కేటాయించడం జరిగింది.కానీ గత ప్రభుత్వం దళిత బంధు 33.124.04 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది.అంబేద్కర్ అభయ హస్తం పథకం స్వయం ఉపాధి రంగాలకు 17 వేల కోట్ల బడ్జెట్ నిధులు కేటాయించడం జరిగింది. కానీ ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే రెండు లక్షల రూపాయలు ఎక్కువ ఇస్తామని చెప్పి ఒక కుటుంబానికి 12 లక్షల చొప్పున అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం. ఎలక్షన్ ముందు చెప్పిన మాట ప్రకారం వెంటనే నిధులు విడుదల చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకొని నిజాయితీ చాటుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాకేష్ మాదిగ కోరడం జరిగింది.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 22

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో సుమారు 370 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు అదనపు పశు వైద్య శస్త్ర చికిత్సకులు డాక్టర్ నరేష్ రెడ్డి తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల పాడి రైతులు మరియు గొర్రెల పెంపకందారులు అప్రమత్తంగా వుండాలని, తగు జాగ్రత్తలు తీసుకొని పాడి పశువులను కాపాడుకోవాలని తెలిపారు. దూడలలో పారుడు రోగం, రక్తపు విరేచనాలు కాల్ఫ్ న్యూమోనియా గొర్రెలలో ప్రధానంగా కాలిపుండు రోగం, న్యుమోనియా వ్యాధులు వస్తాయని తెలిపారు. పాడి గేదెలకు సమీకృత దాణా అందించి మంచి పాల దిగుబడి పొందవచ్చని రైతులకు సూచించారు. మూడు నెలలు పైబడిన అన్ని పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని డాక్టర్ నరేష్ రెడ్డి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎలిగేటి రవీందర్, వెటరినరీ అసిస్టెంట్ కట్కం రమేష్, కార్యాలయ సహాయకులు షేక్ అహ్మద్, పోచయ్య, రైతులు రాజేష్ , ప్రవీణ్, కొప్పెల గంగారం, గణేష్, చెల్కల భీమన్న తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సుంకరి జంగయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 22

చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ జన్మదిన వేడుకలు తెలుగుదేశం కార్యాలయంలో శాల్వాతో సన్మానించి పూలమాలలు వేసి కేక్ కట్ చేయడం జరిగింది. తనంతరం సుంకరి జంగయ్య మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య, చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్, ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్,మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలువేరు రాజు, గుమ్మడి అంజిరెడ్డి, పోలోజు గోవిందా చారి, ఆట వెంకటేశం,గోశిక పాండు, కృష్ణ, తేజ, సంజయ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..



## కంఠమహేశ్వర స్వామి గుడి చుట్టూ సిసి రోడ్డు నిర్మాణం ప్రారంభించిన వెన్ రెడ్డి రాజు

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 22 చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి 14 వ వార్డు లో శ్రీ కంఠమహేశ్వర స్వామి గుడి చుట్టూ సీసీ నిర్మాణం మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. గౌడ సంఘం అధ్యక్షుడు చింతకింది అంజయ్య కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, సందగళ్ళ విజయ సతీష్ గౌడ్,ఎండి బాబా షరీఫ్, కోయడ సైదులు,గౌరవ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్య గౌడ్, ఉపాధ్యక్షులు చెవగొని వెంకటేష్ గౌడ్, ఊడుగు శ్రీనివాస్ గౌడ్, తూర్పునూరి వెంకటేష్ గౌడ్, ఉష్కాగుల రమేష్ గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, ఊడుగుమల్లేష్ గౌడ్, పాలకుల స్వామి గౌడ్, ఊడుగు ఇస్తారు గౌడ్,వర్కాల రవి గౌడ్, బొంగు రమేష్ గౌడ్, తూర్పునూరు బాబుగౌడ్, ఉస్కాగుల శ్రీశైలం గౌడ్, మారుపాకల సైదులు గౌడ్, కాసుల వెంకటేష్ గౌడ్, రాజపేట అశోక్ గౌడ్, ఉష్కా గుల నాగరాజు గౌడ్, వర్కాల పాండు గౌడ్, తదితరులు పాల్గొన్నారు...

## కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సన్న వడ్లకు క్వింటాలకు 500 బోనస్ ఇవ్వాలి

### - యాదాద్రి జిల్లా బిఆర్ఎస్ నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్ డిమాండ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వం అన్నదాతలకు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సన్న వడ్లకు క్వింటాల్ కు 500/ బోనస్ హామీని నిలబెట్టుకోవాలి అన్నారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, ఉమ్మడి నల్లగొండ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి క్వింటాల్ కు 500 బోనస్ ఇస్తామని భారీ ప్రకటనలు చేసి సబ్ కమిటీలు వేసి, రేషన్ కార్డుల జారిపై చర్చించి భేటీ అనంతరం ఉత్తమ్, పొంగులేటి ప్రకటనలు చేశారు రైతులు అడుగుతున్నారు సన్న వడ్లకు క్వింటాల్ కు 500 బోనస్ ఎప్పుడు ఇస్తారని రైతుల కు సమాధానం చెప్పగలరా..! వారికి చెప్పాల్సిన అవసరం మీకు ఉందని డిమాండ్ చేశారు యాదాద్రి బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

## పేకు ఐడితో లోన్.. కంగు తిన్న రైతు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 22

క్రాప్ లోన్ తీసుకుందామని వెళ్లిన ఓ రైతుకు బ్యాంక్ అధికారులు షాకిచ్చారు. ఆ రైతు పేరు పై ఇదివరకే 20 లక్షల లోన్ ఉందని చెప్పడంతో రైతు కంగుతిన్నాడు. ఈ ఘటన జగిత్యాల జిల్లాలో చోటు చేసుకోగా న్యాయం చేయాలంటూ బాధితుడు ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. బుగ్గారం మండలంలోని మద్దునూరు గ్రామానికి చెందిన ముంజాల నారాయణ పేరు పై ఫేక్ ఐడీతో మరొకరు లోన్ తీసుకున్నారు. ఆధార్ లో ఫోటో మార్చి ఫేక్ ఐడీతో లోన్ తీసుకున్నట్లుగా బాధితుడు ఆరోపించాడు. న్యాయం చేయాలంటూ ప్రజావాణి గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశాడు. ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపగా ఈ ఫేక్ ఐడిలోన్ వ్యవహారంలో ఒక్కరే బాధితులా లేక మరికొందరు ఉన్నారా అనేది తెలియాల్సి ఉంది.



## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

వార్త మిర్రర్ మల్లాపూర్ అక్టోబర్ 22 :మల్లాపూర్ మండల కేంద్రంలో మంగళవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చైర్మన్ వేంపేట నర్సరెడ్డి ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ రైతులు మక్కలను కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, లక్ష్మారెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు , రైతులు, మార్కెట్ ఫేడ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాలలో కాంగ్రెస్ నేత హత్య నిందితులను శిక్షించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆందోళన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 22

జగిత్యాల జిల్లా లో రాజకీయ కక్షలు తారా స్థాయికి చేరుకున్నాయి. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ శివారులో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరుడు గంగారెడ్డి (53)ని ప్రత్యర్థులు దారుణంగా హత్య చేశారు. గంగారెడ్డి హెూటల్ నుంచి తిరిగి వస్తుండగా.. కొంతమంది దుండగులు కారుతో ఢీకొట్టి కత్తితో పొడిచారు. దీంతో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గంగారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గంగారెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ నేతలకు రక్షణ లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. కాగా సంతోష్ పై పలుమార్లు ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోలేదని గంగారెడ్డి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ నేత గంగారెడ్డి మృతికి నిరసనగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జగిత్యాల-ధర్మపురి ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు. నిందితుడికి కఠిన శిక్ష పడాలంటూ డిమాండ్ చేశారు. తన తమ్ముడి లాంటి వ్యక్తిని దారుణంగా చంపేశారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసుల తీరుపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మండిపడ్డారు. జగిత్యాలలో బీఆర్ఎస్ రాజ్యం నడుస్తుందా అని ప్రశ్నించారు. గంగారెడ్డిని చంపుతానని బెదిరించిన వ్యక్తిపై ఫిర్యాదు చేసినా ఎందుకు పట్టించు కోలేదని పోలీసులను నిలదీశారు. 20 కేసులున్న రౌడీషీటర్ తో ఎస్సైకి సంబంధాలున్నాయని జీవన్ రెడ్డి ఆరోపించారు. ఎస్సై కాల్ డేటా పరిశీలిస్తే రౌడీషీటర్ తో ఎన్నిసార్లు మాట్లాడేరో తెలుస్తుందన్నారు.కాంగ్రెస్ నేత మారు గంగారెడ్డి హత్య కేసులో ప్రధాన నిందితుడిని



పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం అందుతోంది. హత్యను ఖండించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మరో వైపు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ప్రోద్బలంతోనే హత్య జరిగినట్లు కార్యకర్తలు మాట్లాడటంతో తాను హత్యను ఖండిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఘటనపై పూర్తి విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని సంజయ్ కుమార్ పోలీసులను కోరారు. కొన్నాళ్లుగా జగిత్యాలలో ఎమ్మెల్యే వర్గం, జీవన్‌రెడ్డి వర్గాల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ హత్యతో పరిస్థితి నివురు గప్పిన నిప్పులా ఉంది. తాజా పరిణామాలు ఎటు దారి తీస్తాయనే ఆందోళన నెలకొంది.

## విద్యుత్ షాక్ తో యువకుడి మృతి



మందమర్రి అక్టోబర్ 22: వార్త మిర్రర్ ప్రతినిధి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన ఘటన సోమవారం రాత్రి చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని రెండవ జోన్ కి చెందిన గోగ్గుల సత్య అన్వేష్(22) సోమవారం రాత్రి స్నానం చేసి ఇంటి ఆవరణలో ఉన్న తీగపై టవల్ ఆరా వేసే క్రమంలో అట్టి తీగకు ప్రమాదవశాత్తు విద్యుత్ సరఫరా జరిగి అక్కడే కింద పడిపోయాడు.దీనిని గమనించిన కుటుంబ సభ్యులు సింగరేణి ఏరియా ఆసుపత్రికి తీసుకుపోగా అక్కడ డాక్టర్లు పరిశీలించి చనిపోయినట్లు నిర్ధారించారు. మృతుని తండ్రి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఏఎస్ఐ మల్లేష్ తెలిపారు.



## గంజాయి విక్రయిస్తున్న నిందితుల అరెస్టు

మందమర్రి అక్టోబర్ 22: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాతో పాటు విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి 400 గ్రాముల గంజాయి, ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకోవడం జరిగిందని మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణ అదనపు ఎస్ఐ ఎన్ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి పట్టణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులు పోలీసు వాహనాన్ని చూసి పారిపోగా, వారిని పోలీసులు వెంబడించి పట్టుకొని, తనిఖీ చేయడంతో వారి వద్ద నిషేధిత గంజాయి లభ్యమయ్యిందని,పోలీసుల విచారణలో వారు పట్టణంలోని బురద గూడెం గ్రామానికి చెందిన మక్కల గంగాధర్, బండారి వరుణ్, బండారి మధుసూదన్ లుగా తెలిపారు. వారి వద్ద నుండి 12,500 రూపాయల విలువ గల 400 గ్రాముల గంజాయి, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని, వారిపై ఎన్డిపిఎస్ చట్టప్రకారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా మక్కల గంగాధర్ పై ఇదివరకే పట్టణ పోలీస్ స్టేషన్లో రెండు కేసులు, బెల్లంపల్లి 2టౌన్ పోలీస్ స్టేషన్లో ఒక కేసు నమోదయ్యాయని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ ఎస్ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఇదిలా ఉండగా గంజాయి స్వాధీన పరచుకోవడంలో ప్రతిభ కనబరిచిన హెడ్ కానిస్టేబుల్ రాము, కానిస్టేబుల్ లు మల్లేష్, శ్రీనివాస్ లను బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ అభినందించారు.



## వనస్థలిపురం వాసవి శ్రీ నిలయం పై మద్యం మత్తులో యువకుల బీభత్సం, ఇద్దరి పై దాడి

### - 4 యువకులను అరెస్టు చేసి రిమాండ్ కీ తరలించిన పోలీసులు

ఎల్బీనగర్, 22 అక్టోబర్ వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పరిధిలోని వాసవి శ్రీ నిలయం కోపరేటివ్ సొసైటీ కాలనీ పై మద్యం మత్తులో బీభత్సం సృష్టించిన యువకులపై వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేశారు. వాసవి శ్రీ నిలయం కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కట్ట భరత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరుగురు యువకులపై కేసు నమోదు చేసిన పోలీసులు నలుగురు యువకులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించగా మరో ఇద్దరు పరార్ లో ఉన్నట్లు తెలిపారు. కాలనీ అధ్యక్షులు ఇచ్చిన ఫిర్యాదు కు సంబంధించిన వివరాల ప్రకారం వనస్థలిపురం ఆర్టీసీ కాలనీ పరిసర ప్రాంతాల కాలనీలకు చెందిన సాయి కృష్ణ, ఉదయ గౌడ్, పూజ సాయి, కార్తీక్, దొర సాయిలు ఈనెల 20వ తేదీన రాత్రి 10 గంటల సమయంలో పీకల దాకా మద్యం సేవించిన యువకులు మద్యం మత్తులో పక్కనే ఉన్న వాసవి శ్రీ నిలయం ప్రధాన గేటు ద్వారా దౌర్జన్యంగా లోపటికి చొరబడ్డారు. వారిని అడ్డు కోవడానికి ప్రయత్నించిన సెక్యూరిటీల తో పాటు కాలనీలో నివాసం ఉంటున్న వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి లపై దాడికి పాల్పడ్డారు. వారికి అడ్డు వచ్చిన మహిళల పట్ల సైతం దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే స్థానికులు 100 నెంబర్ కి డయల్ చేయగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నలుగురు యువకులను అదుపులకు తీసుకోగా మరో ఇద్దరు యువకులు పారిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నలుగురు యువకులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించగా మరో ఇద్దరు యువకుల కోసం దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ను శాలువాతో ఘనంగా సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 22

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ను శాలువాతో ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉద్యోగ రీత్యా బదిలీపై వెళ్లాల్సిందేనని, వారు చెప్పిన మంచిని పిల్లలు శ్రద్ధతో చదువుకొని ఉన్న శిఖరాలకు చేరుకోవాలని అన్నారు..ఈ కార్యక్రమంలో నాయకులు సామాల్ల వేణు, కాటిపెల్లి గంగారెడ్డి, కంటి విష్ణు, గ్రామ సేవా సమితి అధ్యక్షులు నల్ల గంగారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చందా రాధ, అంగన్వాడి టీచర్లు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఆయాలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వయం ఉపాధిని ఏంచుకోవడం హర్షణీయం.

### - రంగ రెడ్డి జిల్లా ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నెపు ప్రభు,

యువత స్వయం ఉపాధితో ఎదగాలని రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నెపు ప్రభువు ముదిరాజ్ అన్నారు. మంగళవారం శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని రాళ్ళగూడ సర్వీస్ రోడ్డు ప్రక్కన ప్రాంతంలో కుమార్,ఆకాష్, వల్లబ్, భాగ్యస్వామ్యంతో ఇరానీ డ్యూడ్ కేఫ్ అండ్ బిర్యాని పాయింట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత స్వయంకృషితో ఎదగాలని సూచించారు. సొంత వ్యాపారంతో ఆర్థికంగా ఎదగాలన్నారు.



## వరిపంట నాశనం చేసిన నకిలీ పురుగుల మందుల అమ్మిన వారిపై చర్య తీసుకోవాలంటు

### ఫర్టిలైజర్ షాప్ ముందు రైతుల ధర్నా

మిర్యాలగూడ , అక్టోబర్ 22 :-( వార్త మిర్రర్) నకిలీ పురుగుల మందులు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు మిర్యాలగూడ పట్టణంలోని ఒక ఫర్టిలైజర్ షాప్ ఎదుట ఆందోళనకు దిగారు. దామరచర్ల మండలం దిలావర్ పూరు గ్రామ శివారులో మూడు ఎకరాల వ్యవసాయ భూమిలో దోమ, ఆకు చుట్టు, పొట్టు కుల్లుడు వైరస్ సోకాయని పట్టణంలోని సాగర్ రోడ్ లో ఉన్న హనుమాన్ ఫర్టిలైజర్ షాపును ఆశ్రయించగా సుమారు 12,900 వేల విలువచేసే పురుగుల మందులను ఇచ్చారని దానిని తీసుకెళ్లి పొలానికి పిచికారి చేస్తే వరి పంట మరింత నష్టం వాటిలిందని చెప్పారు. షాపు యజమానిని నిలదీయగా తప్పు జరిగిందని. 4,700 రూపాయలను తీసుకొని మరో మందులను ఇచ్చారని దానిని తీసుకెళ్లి పంటలకు పిచికారి చేస్తే పంట మొత్తం ఎర్రబారి పూర్తిగా నాశనం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై షాప్ యజమాని శ్రీనివాసును సంప్రదించగా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడని ఆరోపించారు. తన పొలం నష్టం జరగడానికి కారణమైన నకిలీ పురుగుల మందులు ఇచ్చిన ఫర్టిలైజర్ షాప్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై ఎంఏవో సైదానాయక్ ను వివరణ కోరగా ఫిర్యాదు అందిందని విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈనెల 23న కేజేఆర్ కాలనీ గ్రామంలో ఆ పంట పొలాలను పరిశీలించి తగు నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తానని తెలిపారు.